


సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 18 సెప్టెంబర్ 2025 పేజీలు : 10




# భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాదు నుండి రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్ సాదా బైనామా పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రభుత్వ భూముల పై అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. సాదా బైనామ కు సంబంధించి భూములు కొన్న వారికి, అమ్మిన వారికి నోటీస్ లు ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సాదా బైనామ రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ సాదా బై నామ లలో దరఖాస్తులు రాబోయే రోజుల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని నివేదించారు. తదనుగు ణంగా అధికారులకు అదేశాలిచ్చామని తెలిపారు.రానున్న రోజుల్లో ప్రతి పట్టేదారునికి భూ ఆధార్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్ట బోతున్నామని తెలియజేసారు.

# దసరా సెలవుల్లో ఊరు వెళ్తున్నారా..?




సెలవులు, పండుగలు ఆనందానికి చిహ్నాం. కానీ ఆ క్షణాలను నేరస్తులు అవకాశాలుగా మార్చుకోవడం కొత్తేమీ కాదు. ముఖ్యంగా దసరా పండుగల సందర్భంగా నగరాల నుంచి స్వగ్రామాలకు వెళ్లే కుటుంబాలు ఇంటి భద్రత, ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని అమీన్ పూర్ పోలీసులు సూచిస్తున్నారు. ఇంటి భద్రతా సూచనలు పండుగ సెలవుల్లో ఊరికి వెళ్తున్న వారు తమ అడ్రస్, ఫోన్ నెంబర్‌ను స్థానిక పోలీస్ స్టేషన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంటి తాళాలు పూల కుండీలు, షూ రాక్స్, డోర్‌మాట్స్ కింద పెట్టకూడదని సూచిస్తున్నారు.

# భూములు కోల్పోయిన రైతులంటే ప్రభుత్వానికి చిన్న చూపా



**భూములు కోల్పోయిన రైతులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన ఫలితం శూన్యం.**

**పరిశ్రమలపై ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదా?**

**ఇళ్ల పట్టాల కోసం 15 ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతులు. రైతులకు పట్టాలిచ్చే విషయంలో నిర్లక్ష్యం ఎందుకు.?**



భూములు కోల్పోయి 15 ఏళ్లు గడిచిన ఇంటి స్థలాలు ఇవ్వని ప్రభుత్వాలు అదే పరిశ్రమలకైతే భూములు తక్షణం కట్టబెట్టారు. రైతులకు మాత్రం వాగ్దానాలే డబుల్ బెడ్ రూమ్,ఇళ్ల పట్టాలు ఇస్తామని ఆశలు పెడుతున్న ప్రభుత్వాలు. డబల్ బెడ్ రూమ్ నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయి నీరు ఉపయోగాలు ఉన్నాయి.15 సంవత్సరాల క్రితం పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని రైతుల నుండి సేకరించిన భూములు ఇప్పటికీ లబ్దిదారులకు అందలేదు. ప్రభుత్వాలు మారినా వాగ్దానాలు మాత్రం మారలేదు. రైతులు ఇచ్చిన భూములు పరిశ్రమలకు, ప్రైవేటు ప్రాజెక్టులకు తక్షణమే కేటాయించబడుతుండగా, పేదలకు ఇళ్లు మాత్రం కలగానే మిగిలిపోతున్నాయి.తోగర్ పల్లి శివారు 418 సర్వే నంబర్ 44 ఎకరాలు అసైన్డ్ భూమి అలియాబాద్ శివారు 29 సర్వే నంబర్ అసైన్డ్ భూమి 8 ఎకరాలు 20 గుంటలు మొత్తం భూమిని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు స్థలాలు ఇవ్వాలని ఉద్దేశంతో సేకరించింది. లబ్దిదారులకు 80 గజాల చొప్పున ప్లాట్లు ఇచ్చినప్పటికీ, అమలు మాత్రం మధ్యలోనే ఆగిపోయింది.

## మల్లన్న పార్టీ పేరు టీఆర్ పీ

**హైదరాబాద్ :** తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. తన పార్టీకి 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అనే పేరును ఖరారు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించి ప్రజల ముందుకు తెచ్చారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా పరిచయం చేశారు. పార్టీ జెండాను రెండు రంగులతో రూపొందించారు. జెండా పైభాగంలో ఎరుపు రంగు, కింది భాగంలో ఆకుపచ్చ రంగు ఉన్నాయి. తీన్మార్ మల్లన్న అసలు పేరు చింతపండు నవీన్ కుమార్. ఆయన మొదట జర్నలిస్ట్‌గా పని చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. రాజకీయ ప్రవేశం 2015లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2021 డిసెంబర్ 7న భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. 2023 నవంబర్ 8న మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి చేరారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు థాక్రే సమక్షంలో చేరారు. 2024లో కాంగ్రెస్ పార్టీ నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అయితే, కులగణనపై దారుణమైన విమర్శలు చేయడంతో 2025 ఫిబ్రవర్ 5న కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ అయ్యారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలు చేస్తూ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆయన సమాధానం ఇవ్వకపోవడంతో సస్పెన్షన్ వేటు వేశారు. తన కొత్త పార్టీ బీసీ సమాజాన్ని ఏకం చేసి, వారి రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం పోరాడే ప్లాట్‌ఫారమ్‌గా రూపొందించానని అంటున్నారు. బీసీల చేతిలో భూములు, సంపద మ, జకీయ అధికారం అమలు చేయడం లక్ష్యమని చెబుతున్నారు. "తెలంగాణ గడ్డ మీద బీసీలు తమకు తాముగా ఒక రాజకీయ పార్టీని తీసుకొచ్చామని బీసీలు ఏకం చేసి, వారి హక్కుల కోసం పోరాడతాము." అని ప్రకటించారు. అయితే మల్లన్న పార్టీ పెట్టడం ఇదే మొదటి సారి కాదు. 2023లో 'తెలంగాణ నిర్మాణ పార్టీ' పేరుతో కొత్త పార్టీ ప్రకటించారు, కానీ అది ముందుకు సాగలేదు. ఇప్పుడు బీసీ ఎజెండాతో కొత్తగా ప్రయత్నిస్తున్నారు. తీన్మార్ మల్లన్న రాజకీయంగా ముఖ్యమంత్రి స్థానాన్నిపొందాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గతంలో బీసీ సంఘాల కోసం సభలు నిర్వహించారు. ఇప్పుడు నేరుగా పార్టీ పెట్టడం ద్వారా.. బీసీల్లోని అన్ని కులాలను ఏకంగా చేసి ఆయన రాజ్యాధికారం చేపట్టాలని అనుకుంటున్నారు.

## మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు ఇంకా మెరుగవ్వాలి

**హైదరాబాద్ :** ;మెంటల్లీ డిసేబుల్ పిల్లలకు సౌకర్యాలు ఇంకా మెరుగవ్వాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ప్రధాని మోదీ గారి జన్మదిన సందర్భంగా బోయినపల్లి లో వృద్ధులకు, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందేర్భంగా ఆతన మాట్లాడుతూ ఈ సమస్యలు ఎందుకు వస్తున్నాయి రీసెర్చ్ పెరగాలి. ఈ కుటుంబాలు చాలా బాధల్లో ఉంటారు. వారికి నేను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. వారి సమస్యలు తీర్చడానికి అన్నివిధాలుగా కృషి చేస్తా. దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా బ్రతకడానికి కేంద్రం ప్రభుత్వం, నరేంద్ర మోడీ గారు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నారు. జీనోం యుగంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనబడాలి. మెంటల్లి డిజేబుల్డ్ కాకుండా చూసుకో వాలి. ఎర్లీ డిటెక్షన్ వల్ల సమస్యను పరిస్కరించవచ్చునన్నారు..మోడీ ప్రధానమంత్రిగా 12వ సంవత్సరంలోకి అడుగు పెట్టారు. 75 సంవత్సరాల వయసులో కూడా నిరంతరం పనిచేస్తున్నారు. 25 ఏళ్ల యువకుని వలె ఆలోచన చేస్తారు. జ్వరం వచ్చింది, మోకాళ్ళ నొప్పులు వచ్చాయి అని ఒక్క రోజు కూడా పడుకోకుండా 365 రోజులు పనిచేస్తున్నారు. మోడీ గారి హయాంలో జన్ ధన్ అకౌంట్స్ ఓపెన్ చేశారు. పళ్ళు అమ్ముకొనేవారు కూడా డిజిటల్ పే మెంట్ చేస్తున్నారు. బిచ్చగాళ్ళ దగ్గర కూడా స్కానర్ కోడ్స్ పెట్టుకుంటున్నారు. మోదీ గారికి జన్మదిన పురస్కరించుకొని జరుగుతున్న ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇలాగే అనేకమంది ముందుకు వచ్చి సేవను అందించాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేజర్ రాజ్ కుమార్, ఆఉఓ సంజయ్ సింగ్, కొల్లి నాగేశ్వరరావు, భానుక నర్మదా మల్లికార్జున, దీపికా, శేఖర్ యాదవ్, మాణిక్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పిట్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట :** పోలీస్ గౌరవ వందన స్వీకరించి జాతీయ పతాకవిష్కరణ గావించి ప్రజలనుదేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు తెలంగాణ అమరవీరులకు జోహార్లు. జై తెలంగాణబైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి వస్తున్న1948 ఆగస్టు 27 న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించము. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం ను ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నాంతెలంగాణ ఉద్యమంలో నీళ్ళు, నిధులు, నియామకాలు ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వారి ఆశయాలు ముందుకు తీసుకుపోతుంది. తెలంగాణ సాధన కోసం సకల జనులు పోరాడారు వారి త్యాగాలు అందరం గుర్తించాలి వారందరికీ ధన్యవాదాలు. 2023 డిసెంబర్ 7 న మీ అందరి ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణాలు దాటాయి. ఆరోగ్య శ్రీ 5 నుండి 10 లక్షలకు పెంచుకున్నాం200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు అందించాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సున్నా వడ్డీ ద్వారా మహిళ పథకాలు అమలు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు ఇతర శాఖల సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆరోగ్యంతోనే దేశ అభివృద్ధి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** మహిళ ఆరోగ్యంగా ఉంటేనే తన కుటుంబం తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. స్వస్త్ నారి- స్వశక్త్ పరివార్ అభియాన్, 8వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను దేశంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనూ ఈ వర్చువల్ ప్రారంభోత్సవం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా బుధవారం నుండి వచ్చే నెల రెండు వరకు అన్ని జనరల్ ఆసుపత్రుల్లో క్యాంపులు నిర్వహించి మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారు. ప్రారంభ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళ తన ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో జిల్లాలో, ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని రెండేళ్ల క్రితమే ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 13 సంవత్సరాలు దాటిన బాలికలు మొదలుకొని మహిళలందరికీ 50 రకాల 50వేల రూపాయలు ఖరీదు చేసే ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ జిల్లాలో 85 శాతం మందికి పరీక్షలు పూర్తయ్యాయని అన్నారు. ఈ పరీక్షల ద్వారా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నయం చేసే అవకాశం ఉంటుందని అన్నారు. మహిళలను చైతన్యం చేసే శుక్రవారం సభ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని తెలిపారు. గర్భిణీలకు ఏఎంసీ పరీక్షలు, టీఫా స్కానింగ్ వంటి విషయాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో పోషణ మాసం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎన్ఆర్ సి సెంటర్ కు తీసుకొచ్చి ఒకసారి పరీక్ష చేయించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది రోగులకు ఎల్లవేళలా సేవలు అందించేందుకు

## ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే ముందు హెల్మెట్ ధరించాలి.

**సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.**



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 17:** ప్రజా జ్యోతి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు దౌల్తాబాద్ మండల పరిధిలోని ముత్యంపేట గ్రామంలో సాంస్కృత సారధి ఆటపాటలతో ప్రదర్శన ఇచ్చారు. జిల్లా కలెక్టర్ హేమావతి ఆదేశాల మేరకు సంస్కృత క కళాబృందం చే, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్ నియంత్రణ, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా, గ్రామాలలో ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనదారులు బైకు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్లాస్టిక్ నివారించేందుకు ప్రజలు కు సాంస్కృత ప్రదర్శన లాతో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస రామారావు, బిట్ల ఎల్లయ్య, కమ్మరి నర్సయ్య , తుమ్మల ఎల్లయ్య, సందుర్ల శేఖర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సబ్బుబిళ్ళ మీద మోదీ చిత్రం వేసిన రామకోటి రామరాజు

**హిందూ ధర్మాన్ని నలుదిశల విశ్వవ్యాప్తం చేసిన వ్యక్తి**

**భారతదేశ గౌరవాన్ని అన్ని దేశాల్లో విస్తరింపజేసిన వ్యక్తి**






**రాయపోల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** భారత ప్రధాని 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సబ్బుబిళ్ళ మీద మోదీ చిత్రాన్ని చిత్రించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన భారతీయ హిందూ ధర్మాన్ని నలుదిశల విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడన్నాడు. భారతదేశ గౌరవాన్ని అన్ని దేశాల్లో విస్తరింపజేసిన ఒకే ఒక ప్రధాని మోదీ గారే అన్నారు. ఇన్ని రోజులు ప్రధానిగా ఉండి ఒక్కరోజు కూడా సెలవు తీసికొని ప్రధాని మన నరేంద్రమోదీనే అన్నారు. ప్రతిరోజు ప్రతి గంట ప్రజల కోసం పనిచేసి కారణజన్ముడు గా నిలిచారన్నారు.

## తెలంగాణకు కాళేశ్వరం కల్పతరువు.! బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్**

తెలంగాణ భవన్ లో రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై డాక్యుమెంటరీపాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. హాజరైన మాజీమంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,బీఆర్ఎస్ నాయకులు

# అంగన్వాడి భవనానికి భూమి పూజ

**అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న ప్రజా ప్రభుత్వం**

**అంగన్వాడి భవనానికి 12 లక్షల మంజూరు**

**రేగోడు ప్రజా జ్యోతి (17 సెప్టెంబర్ 2015)** మండల కేంద్రమైన రేగోడ్ లో అంగన్వాడి భవనానికి మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు భూమి పూజ నిర్వహించడం జరిగిందని పిసిసి మెంబర్ మున్నూరు కిషన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబరావ్ పిఎసిఎస్ మాజీ చైర్మన్లు కులకర్ణి శ్యామ్ రావు కల్లేటి రాధా కిషన్ వైస్ చైర్మన్ నాల చెరువు రాధా కిషన్ తెలిపారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అర్హులైన లబ్ధిదారులకు అందరికీ ఇందిరమ్మ ఇల్లు మండలంలో సిసి రోడ్లు చురుకుగా జరుగుతున్నాయని ఇది ప్రజా ప్రభుత్వం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామమ్మ గ్రామ సెక్రెటరీ అరుణ్ కుమార్ ,మండల కో ఆప్షన్ చోటు మియా ఎస్టీ సెల్ అధ్యక్షులు పీర్య నాయక్ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కుమ్మరి ప్రభాకర్



మాజీ ఎంపిటిసి రామ గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకరప్ప మల్లికార్జున్ పుట్టి దుర్గయ్య దత్తు అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం ఎంపీడీఓ. రమేష్ బాబు

**కల్హ్ ర్. 17. సెప్టెంబర్. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హ్ ర్ లో. జాతీయ సమైక్యత. ప్రజా పాలన ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో రమేష్ బాబు జండా ఎగరవేయడం జరిగింది.... అలాగే తహసిల్దార్ కార్యాలయంలో. కే శివ శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రజా పాలన దినోత్సవం నిర్వహణ బాధ్యతలు అవగాహన అది తెలంగాణ వరకు ఎంత అవసరమో దానికోసం ఎందరో త్యాగ ఫలితమే సొ విశాలమైన తెలంగాణ సాధ్యమైందని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమ స్ఫూర్తిగా ఆనాటి నిజాం ప్రభు తమ రాజ్యాన్ని ఆనాటి దేశ భద్రతాధిపతి సర్దార్ భాయ్ వల్ల పటేల్ ఆధ్వర్యంలో భారతదేశంలో కలిపిన స్వర్ణ యుగమని. మన తెలంగాణ వీరులు మోయిద్దీన్ మగ్దూం.. కొమరం భీమ్. మాడపాటి హనుమంతరావు. ఇలాంటి వీరుల త్యాగఫలమే మన తెలంగాణ రాష్ట్రం. నేటి దినాన్ని ప్రజాపాలనగా మన రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఈ



కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ బాబు ఎంపీఓ శ్రీనివాస్. తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది మరియు ఇతర అధికారులు ఉన్నత అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి ఆరోగ్యానికి, ఆర్థికా భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

**కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో వేల కోట్లు పేదల కోసం ఖర్చు చేస్తున్నదని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు “పేదోడికి సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) నిజమైన ఆర్థిక, ఆరోగ్య భరోసా కల్పిస్తుంది అన్నారు.బుధవారం చిట్కుల్‌లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మొత్తం రూ.3.25 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. లబ్ధిదారుల్లో ఇస్నాపూర్ మున్సిపాలిటీకి చెందిన తిప్పగుడిసే సుజాత (?60,000), కరణం మంజుల (?60,000), తిప్పగుడిసే నవీన్ (?30,000), చిట్కుల్‌లోని మన్నే వెంకటేష్ (?60,000), బొల్లారం మున్సిపాలిటీకి చెందిన రెడ్డి లక్ష్మణ్ రావు (?60,000), గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన తుడుం రాజమ్మ (?55,000) ఉన్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ %-% “అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ఆసుపత్రి ఖర్చులు భారమవుతాయి. అలాంటి పరిస్థితుల్లో సీఎంఆర్ఎఫ్ నిధులు ప్రాణ రక్షకంగా ఉంటాయి. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం ఇప్పటికే వేల కోట్లు ఖర్చు చేస్తోంది. ప్రతి ఆపదలో పేదల పక్కన నిలబడటం కాంగ్రెస్ పార్టీ



ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, ఇస్నాపూర్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, బొల్లారం మాజీ కౌన్సిలర్ సుజాత మహేందర్ రెడ్డి, దానయ్య, ముత్తంగి అశోక్, తుడుం శ్రీనివాస్, గారెల మల్లేష్, మన్నె రఘు, భిక్షపతి రెడ్డి, గోపాల్, గారెల శ్రీనివాస్, దశరథ్, అనిల్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**-వృత్తిదారులే సమాజ నిర్మాణానికి మూలస్తంభాలు**

**బీహెచ్ఈఎల్, తెల్లపూర్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు**

**విశ్వకర్మ మహర్షి శిల్పకళ, వాస్తు శాస్త్రానికి ప్రతీక**

**-బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి**



పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో సోమవారం విశ్వకర్మ జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు బీహెచ్ఈఎల్ టౌన్ షిప్, తెల్లపూర్ దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవాల్లో బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అనంతరం తెల్లపూర్‌లోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలోనూ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ మహర్షి సృష్టి కర్తగా, శిల్పకళ, వాస్తు శాస్త్రం, యంత్రాంగాల రూపకల్పనలో ప్రతీకగా భావించబడతారని తెలిపారు. ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా శిల్పులు, వృత్తిదారులు, కర్మచారులు, కార్మిక వర్గం విశేష పూజలు నిర్వహించడం ఆనవాయితీగా ఉందని గుర్తుచేశారు. వృత్తిదారులు, కర్మచారులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి గౌరవం, ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతి ఉత్సవాలు వృత్తిదారుల ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మాజీ కౌన్సిలర్ లు విశ్వకర్మ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా

**జాతీయ జెండా ఆవిష్కరణ.**

**మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి సెప్టెంబర్ 17** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణా ప్రజాపాలన దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం 1వ వార్డులో స్వచ్ఛతోత్సావ్, స్వచ్ఛత హిసేవ ప్రోగ్రాములో భాగంగా శ్రమదానం నిర్వహించారు. బాలికల పాఠశాలలో విద్యార్థినులచేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మామిళ్ళ కృష్ణ, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ ట్రస్ట్ చైర్మన్ పల్లెర్ల రవీంద్ర గుప్తా, రఘుపతి, మేనేజర్ శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, ఆర్ ఐ. రవిశంకర్, ఎన్విరాన్మెంట్ మధు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# భూములు కోల్పోయిన రైతులంటే ప్రభుత్వానికి చిన్న చూపా...







భూములు కోల్పోయిన రైతులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన ఫలితం శూన్యం.


పరిశ్రమలపై ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదా?

ఇళ్ల పట్టాల కోసం 15 ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతులు.

రైతులకు పట్టాలిచ్చే విషయంలో నిర్లక్ష్యం ఎందుకు.?

కొండాపూర్ ప్రజా జ్యోతి భూములు కోల్పోయి 15 ఏళ్లు గడిచిన ఇంటి స్థలాలు ఇవ్వని ప్రభుత్వాలు అదే పరిశ్రమలకైతే భూములు తక్షణం కట్టబెట్టారు. రైతులకు మాత్రం వాగ్దానాలే డబుల్ బెడ్ రూమ్,ఇళ్ల పట్టాలు ఇస్తామని ఆశలు పెడుతున్న ప్రభుత్వాలు. డబల్ బెడ్ రూమ్ నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయి నీరు ఉపయోగాలు ఉన్నాయి. 15 సంవత్సరాల క్రితం పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని రైతుల నుండి సేకరించిన భూములు ఇప్పటికీ లబ్ధిదారులకు అందలేదు. ప్రభుత్వాలు మారినా వాగ్దానాలు మాత్రం మారలేదు. రైతులు ఇచ్చిన భూములు పరిశ్రమలకు, ప్రైవేటు ప్రాజెక్టులకు తక్షణమే కేటాయించబడుతుండగా, పేదలకు ఇళ్లు మాత్రం కలగానే మిగిలిపోతున్నాయి. తోగర్ పల్లి శివారు 418 సర్వే నంబర్ 44 ఎకరాలు అసైన్డ్ భూమి అలియాబాద్ శివారు 29 సర్వే నంబర్ అసైన్డ్ భూమి 8 ఎకరాలు 20 గుంటలు మొత్తం భూమిని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు స్థలాలు ఇవ్వాలని ఉద్దేశంతో సేకరించింది. లబ్ధిదారులకు 80 గజాల చొప్పున ప్లాట్లు ఇచ్చినప్పటికీ, అమలు మాత్రం మధ్యలోనే ఆగిపోయింది. ప్రభుత్వం వాగ్దానాలు 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం: పాత ప్లాట్లను రద్దు చేసి, “అర్హులందరికీ 125 గజాల ఇళ్లు ఇస్తాం” అని హామీ ఇచ్చింది. కానీ అమలు కాలేదు. 2018లో టీఆర్ఎస్ రెండోసారి: ఎఫ్ సి ఐ గోదాములు, స్టేడియం నిర్మాణం కోసం భూమి ప్రతిపాదనలు చేసి వదిలేసింది. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం పాత ప్రతిపాదనలు రద్దు చేసి, తోగర్ పల్లి భూమిలోని 44 ఎకరాలను టీజీఐఐసి ద్వారా ప్రైవేటు పరిశ్రమలకు విక్రయించినట్లు సమాచారం. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిస్థితి అలియాబాద్ భూమిలో 50 ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ ఇళు ్లు నిర్మించి నిరుపేదలైన లబ్దిదారుల ఇచ్చారు. మిగతా భూభాగంలో అపార్ట్మెంట్ తరహా ఇండ్లు నిర్మాణం ప్రారంభమై, స్లాబ్ వరకు ఆగిపోయాయి. ప్రస్తుతం పాడైపోతూ నిలిచిపోయాయయి. నిరుపయోగంగా. రైతుల సంఖ్య అలియాబాద్ రైతులు 22 మంది తొగరుపల్లి రైతులు 71 మంది ఇప్పటికీ వారికి ఇళ్ల స్థలాలు కానీ, నష్టపరిహారం కానీ అందలేదు. రైతుల డిమాండ్స్ 1, భూమికి భూమి ఇవ్వాలి లేదా 2. బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి 3. ఆగిపోయిన డబుల్ బెడ్ రూమ్. నిర్మాణాలను పూర్తి చేసి ఇవ్వాలి ప్రభుత్వాలు పరిశ్రమలకు భూములు అమ్మడానికి వెంటనే నిర్ణయాలు తీసుకుంటాయి. కానీ రైతుల నుండి సేకరించిన భూముల విషయంలో మాత్రం కాలయాపన, నిరక్ష్యం తప్ప మరేమీ కనిపించడం లేదు. 15 ఏళ్లుగా ఇళ్లు స్థలాల కోసం ఎదురుచూస్తున్న పేదలు, భూములు కోల్పోయిన రైతులు ఇప్పుడు ఒక్క మాటే చెబుతున్నారు” ఇంటి స్థలమా.. లేక నష్టపరిహారమా.. ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కొండాపూర్ ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారం.



కొండాపూర్ ప్రజా జ్యోతి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మండల విద్యాధికారి దశరథ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మండలంలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఎంపీడీవో వేణుగోపాల్, తహశీల్దార్ అశోక్, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి గా సిహెచ్ రాజ్కుమార్ నియామకం.

జాతీయ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మెహతాబ్ రాయ్.



కల్హే ర్. 17. సెప్టెంబర్. ట ప్రజా జ్యోతిఊ సంగారెడ్డి జిల్లా లోని నారాయణ్ ఖేడ్ ప్రాంతీయ కార్యాలయం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహతాబ్ రాయ్,ఇండియా ఇన్చార్జి ,రాష్ట్ర అధ్యక్షులు బి సర్వేందర్, ఆదేశానుసారంగా బుధవారం రోజున నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ గౌస్ చిస్తి , ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ సమావేశం నిర్వహించి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి గా సిహెచ్ రాజ్ కుమార్ కు నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం పేర్కొన్నారు. గతంలో సంఘం జిల్లా చైర్మన్గా, పలు సంఘాలలో పనిచేస్తూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించుటకు తన వంతు కృషి చేయడం జరిగిందని అందుకోసం సమాజ సేవకు మరింత కృషి చేసేందుకు, మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన కొరకు జిల్లాలో అన్నీ జిల్లాలో, డివిజన్లో, మండలాలలో పూర్తి స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి మెంబర్ షిప్ పెంచడానికి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి గా సిహెచ్ రాజ్ కుమార్ ను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. తనపై నమ్మకముతో ఎంపిక చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సిహెచ్ రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ గౌస్ చిస్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి మైనో దిన్ ఖురేషి, డివిజన్ అధ్యక్షుడు ఎస్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి



కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17 ఆంధ్రప్రభ విలేకరి సత్య గౌడ్ ఇటీవల మాతృవియోగం చెందింది బుధవారం మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి మండల పరిధి కన్నారం గ్రామంలో సత్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే తో పాటు కౌడిపల్లి మాజీ సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి , పిఎసిఎస్ సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, ప్రధాన కార్యదర్శి అంపటి సంతోష్ కుమార్, గౌడ జన. హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్ , కౌడిపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరు శాఖయ్య, రైలాపూర్ మాజీ సర్పంచ్ శేకులు, కాంగ్రెస్ యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, వెంకటేశం, తదితరులు ఉన్నారు.

# పెద్ద శంకరంపేటలో వైభవంగా విశ్వకర్మ మహోత్సవం

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట లో బుధవారం విశ్వకర్మ మహోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పేటలోని విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం భవనంలో ఉదయం నుండి ప్రత్యేక హోమం ,యజ్ఞం విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో యువకులు పట్టణ పురవిధుల గుండా తిరుగుతూ జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ అంటూ ర్యాలీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు బాయ్ కాడి నర్సింలు చారి. ప్రధాన కార్యదర్శి కాజిపల్లి సంతోష్ కుమార్. గౌరవ సలహాదారులు బలరాం లక్ష్మణ్. అన్నారం సత్యనారాయణ. బాయ్ కాడి రాములు. నాగభూషణం. ఉపాధ్యక్షులు అన్నారం మురళి చారి. నాగరాజు. కోశాధికారి మెల్ల జలంధర్. రాజు గిరిబాబు. నరేష్. మధు మహేష్. శ్రీనివాస్ చారి అధిక సంఖ్యలో యువకులు స్వర్ణకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.....



# దసరా సెలవుల్లో ఊరు వెళ్తున్నారా..?

-ఇంటి భద్రత సైబర్ మోసాలపై 'జర భద్రం'
-ప్రజల అప్రమత్తతతోనే నేరాల కట్టడి సాధ్యం.
-అమీన్ పూర్ పోలీస్ ల సూచన.

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** సెలవులు, పండుగలు ఆనందానికి చిహ్నం. కానీ ఆ క్షణాలను నేరస్తులు అవకాశాలుగా మార్చుకోవడం కొత్తేమీ కాదు. ముఖ్యంగా దసరా పండుగల సందర్భంగా నగరాల నుంచి స్వగ్రామాలకు వెళ్లే కుటుంబాలు ఇంటి భద్రత, ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని అమీన్ పూర్ పోలీసులు సూచిస్తున్నారు. ఇంటి భద్రతా సూచనలు పండుగ సెలవుల్లో ఊరికి వెళ్తున్న వారు తమ అడ్రస్, ఫోన్ నెంబర్‌ను స్థానిక పోలీస్ స్టేషన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇంటి తాళాలు పూల కుండీలు, షూ రాక్స్, డోర్‌మాట్స్ కింద పెట్టకూడదని సూచిస్తున్నారు. ఇంటి తాళాలు, విలువైన వస్తువులు తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని, వాహనాలను రోడ్డు పక్కన కాకుండా ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలని సూచించారు. పని మనిషి ఉంటే ప్రతిరోజు వాకిలి ఊడ్చి ముగ్గు పెట్టమని చెప్పడం, సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవడం, ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చెక్ చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఊరికి వెళ్తున్న సమాచారాన్ని నమ్మకమైన వ్యక్తులకు మాత్రమే చెప్పాలని, కొత్త వ్యక్తుల కదలికలపై అనుమానం వస్తే వెంటనే 100 డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అమీన్ పూర్ పోలీసులు సూచిస్తున్నారు, డిజిటల్ అరెస్ట్ మోసం అప్రమత్తతే ఆయుధం ఇటీవలి కాలంలో 'డిజిటల్ అరెస్ట్' పేరుతో మోసాలు పెరుగుతున్నాయి. ఈ వ్యవస్థ అసలు లేదని, వాట్సప్ వీడియో కాల్‌లో ఎలాంటి పోలీస్ విచారణ ఉండదని అధికారులు తెలిపారు. వాట్సప్‌లో అనుమానాస్పద కాల్స్‌కు స్పందించకూడదని, అనుమానం కలిగితే వెంటనే కాల్ కట్ చేయాలని సూచించారు.




ఏవైనా మోసపూరిత కాల్స్ వస్తే 1930 నంబరుకు వెంటనే ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఇంట్లో పెద్దలకు ఈ విషయాన్ని వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. "మన అవగాహనతోనే సైబర్ నేరాలను అరికట్టగలం" అని పోలీసులు స్పష్టం చేశారు.పండుగ షాపింగ్ జాగ్రత్తలు దసరా పండుగ సందర్భంగా షాపింగ్ ఎక్కువగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని, ఈ సమయంలో మోసగాళ్లు నకిలీ వెబ్‌సైట్లతో చాకచక్యంగా మోసాలు చేస్తారని హెచ్చరించారు. భారీ డిస్కౌంట్లు, ఆఫర్లు పేరుతో మోసగించేందుకు యత్నిస్తారని, వాట్సప్ టెలిగ్రామ్ గ్రూపుల్లో వచ్చే ఫేక్ లింకులను క్లిక్ చేయొద్దని సూచించారు.అలాగే వెబ్‌సైట్‌లో కొనుగోలు చేసే ముందు (యు ఆర్ ఎల్ )జాగ్రత్తగా పరిశీలించాలని, అనుమానాస్పద వెబ్‌సైట్ లో డెబిట్/క్రెడిట్ కార్డు వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వొద్దని హెచ్చరించారు. "సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను నమ్మేముందు జర భద్రం" అనే నినాదంతో పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# కౌడిపల్లిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం.

**కౌడిపల్లి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 17** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని మండల కేంద్రమైన కౌడిపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ మురళి , ఎం ఆర్ సి వద్ద ఎంఈఓ బాలరాజ్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏడిఏ పుణ్యవతి, పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద పిఆర్ డిప్యూటీ ఈ ఈ అమరేశ్వర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధాన ఉపాధ్యాయురాలు లలితాదేవి, జాతీయ



జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల వ్యాప్తంగా పాఠశాలల వద్ద ప్రధాన ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మాజీ సర్పంచ్ వేంకటేశ్వర రెడ్డి, పిఏసిఎస్ సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్నం రెడ్డి, గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్ , ముదిరాజ్ సంగం మండల అధ్యక్షుడు మటూరి శాకయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడ శ్రీనివాస్ గుప్తా , మాక్బుల్ ,పాషా,వెంకటేశం, మాజీ ఏఎంసి చైర్మన్ జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.

**జాతీయ జెండా ఆవిష్కరించిన తాసిల్దార్ అశోక్.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను మండల తాసిల్దార్ అశోక్ ఆవిష్కరించారు. మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో కూడా ఆయా అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో మహానుభావులు చేసిన త్యాగఫలం వల్లనే తెలంగాణ ప్రభుత్వం సాధ్యమైందని అన్నారు. ప్రతి ఒక్కరికి కబంధహస్తాలతో విముక్తి పొందిన దినం. నీటి సూదినాన్ని ప్రజాపాల దినంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సోమేశ్వరి, ఆర్ ఐ రాజు,రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, స్పెషల్ ఆఫీసర్లు,పంచాయతీ కార్యదర్శులు, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో జోగిపేటలో తెలంగాణ విమోచన వేడుకలు

**-జెండా ఆవిష్కరించిన అందోల్ జోగిపేట అధ్యక్షురాలు పావని**



**అందోలు, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జోగిపేట పట్టణంలో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందోల్ జోగిపేట అధ్యక్షురాలు పావని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన నాటినుండి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా జాతీయ సమైక్యత దినం అని గత ప్రభుత్వం, ప్రజా పాలన దినోత్సవం అని ఈ ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తూ ఓ వర్గాన్ని సంతృప్తి పరచడానికి వెంపర్లాడుతున్నాయని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవిస్తూ భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే జోగిపేట పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశామన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం తో పాటు దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం కూడా సెప్టెంబర్ 17 కావడంతో పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి నిర్వహించడం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం వంటి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అందోల్ జోగిపేట పార్టీ అధ్యక్షురాలు పావని, కోకన్వీనర్ సుమన్, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ జగన్నాథం, రమేష్, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో దేశం అగ్రగామిగా

-జోగిపేటలో నిర్వహించిన ప్రధాని మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా కన్వీనర్ చంద్రశేఖర్

**అందోలు, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** ప్రపంచ దేశాలలో భారత దేశం మోడీ పాలనలో అగ్రగామిగా నిలుస్తుందని ప్రధాని జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆందోలు నియోజకవర్గ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన కూడలి హనుమాన్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని టపాసులు కాల్చి వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుంటూ తమ అభిమాన నాయకుడి జన్మదిన వేడుకల శుభాకాంక్షలు తెలుపుతూ సంబరపడ్డారు. మోడీ జయహో అంటూ నినాదాలు చేశారు. అనంతరం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మోడీ జన్మదినం సందర్భంగా అభిమానుల రక్తదానం మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆందోల్ బిజెపి శ్రేణులు, మోడీ అభిమానులు జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి బ్లడ్ డొనేట్ చేశారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆందోల్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతుందని అన్నారు. ప్రపంచ దేశాలలో మన దేశాన్ని



అగ్రగామిగా నిలిపడమే లక్ష్యంగా ప్రధాని అహర్నిశలు సైనికుడివలే కృషి చేస్తున్నాడు. ఇంతటి గొప్ప నాయకుడు ప్రధానిగా ఉన్నప్పుడు పార్టీ కోసం మేమంతా పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఆందోల్ జోగిపేట అధ్యక్షురాలు మహేశ్వర్ పావని, జిల్లా కౌన్సిల్ మెంబర్ శివ శంకర్, నియోజకవర్గం కో కన్వీనర్ మహేష్కర్ సుమన్, జిల్లా కార్యదర్శి భూమయ్య, మాజీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు రత్నపురి జగన్నాథం, జిల్లా నాయకులు రవీంద్ర నాయక్, మండల అధ్యక్షులు చౌటకూర్ అధ్యక్షులు ప్రవీణ్, అల్లాదుర్గ్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మునిపల్లి అధ్యక్షులు నాగిశెట్టి, పుల్కల్ అధ్యక్షులు నవీన్, అందోలు మండల నాయకులు వని రమేష్, గడ్డమీద రాజు, పాపయ్య, నందు పాండు, సందీప్ గౌడ్, శంకర్, ఖలీల్, శంకర్ గౌడ్, యాదగిరి, శ్రీకాంత్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

అధికారులను ఆదేశించిన రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్

**మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 17 :** బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాదు నుండి రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్ సాదా బైనామా పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రభుత్వ భూముల పై అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. సాదా బైనామ కు సంబంధించి భూములు కొన్న వారికి, అమ్మిన వారికి నోటీస్ లు ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సాదా బైనామ రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ సాదా బై నామ లలో దరఖాస్తులు రాబోయే రోజుల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని నివేదించారు. తదనుగు ణంగా అధికారులకు అదేశాలి చ్చామని



తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి పట్టేదారునికి భూ ఆధార్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్ట బోతున్నామని తెలియజేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏవో యూనస్ ఏడి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం..

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

**అల్లాదుర్గం సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** భారతదేశంలో హైదరాబాద్ సంస్థను విలీనం చేయటంతో సెప్టెంబర్ 17న తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం గా జరుపుకుంటున్నారని అల్లాదుర్గం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు మమత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చింది .అప్పట్లో అనేక సంస్థానాలు దాదాపు 560 ఉండేవి. హైదరాబాద్ ఇప్పటి తెలంగాణ ను మహారాష్ట్ర, కర్ణాటక లోని ప్రాంతాలను కలుపుకొని హైదరాబాద్ సంస్థానంగా ఉండేది. ఈ సంస్థానం నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో కొనసాగింది. భారత దేశంలో హైదరాబాద్ సంస్థానం ను విలీనం చేయాలని తెలుపగ ఆయన నిరాకరించారు. నిజాం పాలనలో రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొన్నారు. ఆయనకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు. అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ,హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోల్ ను



ప్రారంభించారు. ఈ ఆపరేషన్ పోల్ భారతదేశంలో హైదరాబాద్ను విలీనం చేసేందుకు చేపట్టిన ప్రక్రియ గా పేర్కొన్నారు సెప్టెంబర్ 13 నుండి17 వరకు కొనసాగింది. 17 న భారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేసేందుకు అంగీకరించడంతో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

## ప్రధానమంత్రి మోదీ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోది పుట్టినరోజు సందర్భంగా కొండాపూర్ మండల పరిధిలో గల తెర్పోల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, భాజపా పార్టీ నేతల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో సాగుతుందని,ఆర్టికల్ 370 రద్దు, సి ఏ ఏ బిల్ లాంటి సహాసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న మోదీ గారు నిండు నూరేళ్ళు ఆరోగ్యాంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అప్రాది యెల్లయ్య, సీనియర్ నాయకులు మల్లేశం, సాయి, రాజేందర్ రెడ్డి ,శివ, విష్ణు, వెంకట్ రెడ్డి, వెంకటేశం, మహేష్, మధు, రమేష్, ప్రశాంత్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతులు



**వెల్దుర్తి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 17** వెల్దుర్తి మండల కేంద్రంలోని రైతులకు యూరియా కోసం అవస్థలు తప్పడం లేదు. యూరియా బస్తాల టోకెన్ల కోసం ప్రతి రోజూ రైతు వేదిక వద్ద క్యూలైన్ లు కడుతున్నారు. అయిన రైతులకు యూరియా సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం వెల్దుర్తి రైతు వేదిక వద్ద యూరియా బస్తాల టోకెన్ల కొరకు రైతులు పెద్ద సంఖ్యలో క్యూలైన్లో నిలబడ్డారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల యొక్క పొలం పాస్ పుస్తకాలను పరిశీలిస్తూ రైతులకు యూరియా బస్తాలకు సంబంధించిన టోకెన్లను రైతులకు అందజేశారు. టోకెన్లతో రైతులు వెల్దుర్తి సొసైటీ వద్ద యూరియా బస్తాలను కొనుగోలు చేశారు.

## తహశీల్దార్‌కు గ్రామ పరిపాలన అధికారుల ఘన సన్మానం



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 17, ( ప్రజా జ్యోతి ) :** మండల కేంద్రంలో గ్రామ పరిపాలన అధికారులు స్థానిక తహసీల్దార్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధి, పౌరసేవల అందజేతలో తహసీల్దార్ అందిస్తున్న సహకారం, మార్గనిర్దేశం పట్ల కృతజ్ఞతగా ఈ సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు శాలువా కప్పి సన్మానించారు. సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజలతో కలిసి పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జి పి ఓ లు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి ఎక్కువ నిధులు వచ్చేలా కృషి చేస్తా

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి

మెదక్ ( ప్రజాజ్యోతి), 17 సెప్టెంబర్ : ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ప్రభుత్వం సరసమైన ధరలకే లబ్ధిదారులకు ఇసుకను అందించడం జరుగుతుందని కార్మిక శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ను బుధవారం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని మార్కెట్ యార్డులో శాండ్ బజార్, వైకుంఠధామ ప్రారంభోత్సవానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కేవలం నల్గొండ నుంచి వస్తున్న ఇసుకకు ఒక్క మెట్రిక్ టన్నుకు రవాణా చార్జి కింద 1200 చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుందన్నారు.. ఇసుక మాఫియాను తొలగించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని ఆయన తెలిపారు. మెదక్ జిల్లాకు పదివేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రస్తుతం 32, 40 శాతం ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు గతంలో పుస్తెలు మెట్టెలు పెట్టి వైద్యం చేయించుకునే వారని కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చిన తర్వాత 10 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 27 వేల మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య చికిత్సలు చేయించుకున్నారని ఆయన తెలిపారు .అందుకోసం 900 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 800 లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడకుండా మంచి పరిపాలన అందిస్తున్నారన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెదక్ జిల్లాకు 20వేల కొత్త రేషన్




కార్డులు రాష్ట్రానికి 17 లక్షల కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. నిరుపేదలకు మూడు పూటలా సన్న బియ్యంతో అన్నం తినాలనే ఉద్దేశంతో 12 వేల కోట్లు ఖర్చు చేసి సన్న బియ్యం అందించడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ఎక్కువ నిధులు వచ్చేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికోసం ప్రభుత్వం జిల్లా, నియోజకవర్గ స్థాయిలో శాండ్ బజారులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులు రవాణా ఖర్చు కింద 1200 చెల్లించి పంచాయతీ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకువస్తే శాండ్ బజార్ లో మెట్రిక్ టన్ను చెప్పున ఇసుకను తీసుకెళ్లాలన్నారు . ఇసుక నల్గొండ నుంచి రావడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం నర్సాపూర్ శాండ్ బజార్.లో 1100 మెట్రిక్ టన్నుల ఇసుక ఉందని తెలిపారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ సమీపంలో ప్రభుత్వం తరపున నిర్మించిన మాడల్ ఇందిరమ్మ ఇల్లును మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ నగేష్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, టిఎస్ఎండిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సరసమైన ధరకే ఇసుక

వివేక్ వెంకట స్వామి



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సరసమైన ధరకే ప్రభుత్వం ఇసుకను అందజేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని మార్కెట్ యార్డులోని సాండ్ బజార్, వైకుంఠధామం ప్రారంభోత్సవానికి మంత్రి వెంకట్ స్వామి, కలెక్టర్ రాహుల్ రాజ్, అడిషనల్ కలెక్టర్ నాగేష్'తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన సాండ్ బజారును మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక ఇబ్బందులు కలవకుండా ఉండేందుకు, వారికి చేయూతనివ్వలనే ఉద్దేశంతో ప్రభుత్వం సాండ్ బజార్'ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తుందని స్పష్టం చేశారు. నల్గొండ నుండి బజారుకు వస్తున్న ఇసుకకు లబ్ధిదారులు ఒక్కొక్క టన్ను చొప్పున కేవలం 1200 చెల్లించాలన్నారు. దళారులు అధిక రేటుతో విక్రయించడంతో, లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇసుక బజారులను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 2800 కమిషన్లతో సాండ్ మాఫియా దందా నడిపించిందని, రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడిన తర్వాత ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన ఇసుకను అందించాలని ఆలోచన చేసిందన్నారు. జిల్లాలో పదివేల ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని ప్రస్తుత 32 నుండి 40 శాతం వరకు ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కొరకు అనేక పథకాలు చేపడుతుందన్నారు. గతంలో పుస్తె మెట్టెలు అరువుకు పెట్టి వైద్యం చేయించుకునే పరిస్థితి నెలకొన్న రోజులు ఎన్నో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 10 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందని, ఇప్పటివరకు 27,000 మంది రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య చికిత్సలు చేయించుకున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రానికి 17 లక్షల కొత్త రేషన్ కార్డులు, మెదక్ జిల్లాకు 20వేల కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ప్రతి పేదవాడు మూడు పూటల సన్న బియ్యంతో అన్నం తినాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మైపాల్, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, మాజీ శాసనసభ్యుడు మదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**అల్లాదుర్గం సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం ..మండల కేంద్రమైన అల్లాదుర్గంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూల మాలలతో పూజలు నిర్వహించి విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టి కర్త అయినటువంటి విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వడ్ల పాపయ్య చారి, గౌరవ అధ్యక్షులు నారాయణ చారి, కుమార్ చారి, దుర్గేష్ చారి, నరసింహులు చారి, జనార్ధన్ చారి, బాలరాజ్ చారి, విజయ్ నవీన్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలు రాచరిక వ్యవస్థ నుండి విముక్తి పొందిన రోజు

-అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్



**అందోలు, సెప్టెంబర్ 17, (ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 17 రాచరిక వ్యవస్థ నుండి విముక్తి పొంది, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న సుదినం అని ఆందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం కన్సాన్ పల్లి గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగరాజు జెండా ఆవిష్కరణ చేయగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెనుగు మహిపాల్, మొరబోయిన కృష్ణ, రమేష్ గౌడ్, చిలకంటి వీరన్న లతో కలిసి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అమరులకు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరులకు, స్వాతంత్ర సమరయోధులకు జోహార్లు అర్పించారు. అనంతరం ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేడు రాచరిక వ్యవస్థనుండి ప్రజాపాలన వైపు అడుగులు పడిన సుదినం అని, ఎందరో అమర వీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ సమాజానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు సిద్ధించాయని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలకు చారిత్రాత్మకమైన రోజు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన ప్రభుత్వంలో ఈరోజును ప్రజాపాలన దినోత్సవం గా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ ఫలాలు గ్రామంలో అర్హులైన అందరికీ అందేలా సంయుక్తంగా కలిసి నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో శేరి ప్రభాకర్ రెడ్డి, చక్రాల వెంకయ్య, కమ్మరి నాగభూషణం, రామన్న గారి నర్సింహులు, కల్లపల్లి ప్రభు, చంద్రయ్య, రమేష్, మహేష్, దుర్గయ్య, యాదయ్య, జగన్, క్రిష్ణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక పంపిణీ

**జిల్లా ఇన్చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి**

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుకను ఉచితంగా పంపిణీ చేస్తుందని కార్మిక, ఉపాధి శిక్షణ, ఫ్యాక్టరీలు, గనుల మరియు భూగర్భ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 'సాండ్ బజారు'ను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలవకుండా ఉండేందుకు, వారికి చేయూతనివ్వాలన్నా ఉద్దేశంతో ప్రభుత్వం ఇసుక బజారుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. దళారులు అధిక రేటుతో ఇసుకను విక్రయించి, లబ్ధిదారులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇసుక మాఫియాను తొలగించాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని స్పష్టంగా తెలియజేశారు. కలెక్టర్ రాహుల్ రాజ్, అడిషనల్ కలెక్టర్ నాగేష్, ఆర్డీవో మైపాల్,



తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రామ్ చరణ్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**మర్కూక్ సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి )**ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఏడుకేట్ ఫౌండేషన్ ఫౌండర్ మధు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్కూక్ మండలంలోని పలు పాఠశాలలో ఫౌండేషన్ తరపున సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ శాతం వెనుకబడిన వర్గాల పిల్లలు విద్యను అభ్యసిస్తారని పేర్కొన్నారు. అలాంటి వెనుకబడిన వర్గాల పిల్లలకు ఎంతో కొంత సేవ చేయాలని దృఢ సంకల్పంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు స్పోర్ట్స్ కీట్స్ బెంచీలు కంప్యూటర్లు తదితర విద్యార్థులకు అవసరమై వాటిని అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తి కలుగుతుందని అన్నారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి



మాట్లాడుతూ ఎర్రవల్లి పాఠశాలలో ఫౌండేషన్ సేవలు చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఓంకార్, నాయకులు తుమ్మ కృష్ణ, బాల్ రాజు, బాబు, నవీన్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**... శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**..... చూపారులను అలరింప చేసిన చిన్నారులు నృత్యాలు**



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 17, ( ప్రజా జ్యోతి ) :** మిడిదొడ్డి మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం రాత్రి స్వామివారి సేవా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమంలో భాగంగా భజన మండలి కార్యకర్తలు భజనాలు చేస్తూ, చిన్నారులు నృత్యాలతో ఉట్లను కొడుతూ చూపారులను అలరింపచేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు తోట కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం శ్రీకృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో భజన మండలి కార్యకర్తలతో పాటు, గ్రామ ప్రజలు, భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గం రహదారి పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



**అల్లాదుర్గం సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. మండల కేంద్రమైన అల్లాదుర్గం వెళ్లే ప్రధాన రహదారిపై నీటి ప్రవాహంతో రాకపోకలు నిలిచిపోయిన ప్రాంతాన్ని బుధవారం ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సందర్శించి రహదారి ఇబ్బందులను పరిశీలించారు. ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో అల్లాదుర్గం వరద నీటితో రోడ్డు వెంబడి రాకపోకలు గత కొన్ని రోజులుగా గ్రామ ప్రజలకు ఆటంకాలు కలుగుతున్న విషయాన్ని మంత్రి గారికి ప్రజలు, నాయకులు వివరించగా రోడ్డు మరమత్తు పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించడంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరద ప్రవాహాన్ని పరిశీలించారు. త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రజాసమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుభాష్ రావు, శ్రీనివాస్ రెడ్డి, బాల కిషన్ ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయ శిక్షణ తరగతులు పోస్టర్ ఆవిష్కరణ



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 17,( ప్రజా జ్యోతి ) :** మండల కేంద్రంలోని అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20,21, తేదీలలో (దుబ్బాక) రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ నిర్వహించబోయే యువత రాజకీయ శిక్షణ తరగతుల పోస్టర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్సై తౌడ సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో మంచి రాజకీయ వ్యవస్థ కోసం యువత ముందుండాలని, నేటి సమాజంలో యువతనే రాజకీయంగా ఎదగాలని, యువతకు ప్రత్యేక శిక్షణ కోసం రాజకీయ నిపుణులు, సైకాలజిస్టులు, మోటివేషన్ స్పీకర్స్, బిజినెస్ గ్రోత్ స్ట్రాటెజిస్ట్, ప్రముఖవక్తల చేత శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత తప్పకుండా ఉచిత రిజిస్ట్రేషన్ స్కానింగ్ కోడ్ చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, సిఐటియు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తోట అంజిరెడ్డి, జిగిరి అమర్, రాజేశం, కాస కిష్టయ్య, దేవరాజు, అస్క స్వామి, మొగుళ్ల మల్లేశం, నక్క సాయి, మద్దెల చంద్రం, సదానందం, కరుణాకర్, రోశయ్య, అంజయ్య, చీమల రాములు, మల్లయ్య, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

.....పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయాలు

... మండల పార్టీ అధ్యక్షులు అమర్

**మిరుదొడ్డి, సెప్టెంబర్17, ( ప్రజా జ్యోతి ) :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు నిజాం దోపిడీ పాలన నుండి విముక్తి పొందారని, ఆ రోజే నిజమైన స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. తెలంగాణ విమోచన యోధుల త్యాగాలను తరతరాలకు చాటాలని, యువత ఆ చరిత్రను అధ్యయనం చేసి, స్వేచ్ఛా విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు.ఀబీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకుంటోందని గుర్తుచేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిని అధికారిక పర్వదినంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలంటు ప్రత్యేక పూజలు నిర్వహించి, పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి



నాయకులు రోశయ్య, మల్లేశం, దేవరాజు, సదానంద రెడ్డి, స్వామి, కృష్ణా, రాజు, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, కర్ణాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు. ... పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ మిడిదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి నాయకులు మదూరి రాజు , బోయిని రాజు లు బిస్కెట్లు, పండ్లు, పంపించేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినం మోడీ పుట్టినరోజు వేడుకలు

**కొండపాక: సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి..** బీజేపీ కొండపాక మండల శాఖఆధ్వర్యంలో మంగళవారం దుద్దెడలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. జాతీయ జెండా ఎగురవేసి, అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత మోడీ జన్మదినం సందర్భంగా కొండపాక మండల బీజేపీ కార్యకర్తలు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నీల సత్యం ముదిరాజ్, సీనియర్ నాయకులు గడ్డమీద రామస్వామి, గిరి నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శులు తుప్పుడు స్వామి, భాషమైన ప్రశాంత్, కార్యదర్శులు కూరెళ్ళ అభిలాష్ రెడ్డి, నీల వేణు, మంద బిక్షపతి, గుడిగోళ్ల రాజు,



నాయకులు ఆరేపల్లి లింగం గౌడ్, తిరుపతి పాండు, జంగిడి బాబు, ఉనుగూరు సురేష్, మంతూరి రాజు, ఉడుత కమలాకర్, వడ్లకొండ రాజు, రాజగిరి భాస్కర్, యామ అనిల్, ప్రేమ్ కుమార్, వడ్లకొండ సంధ్య, యామ భవాని తదితరులు పాల్గొన్నారు.

# అమరులకు నివాళులర్పించిన మంత్రి పొన్నం ఎంపీ చామల

– అమరుల కుటుంబాలకు సత్కారం అభ్యున్నతికి భరోసా

**చేర్యాల/ధూల్మిట్ట సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):** ధూల్మిట్ట మండలం వీరభైరాన్పల్లి గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అమర వీరులకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, నాటి రజాకారుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరుల కుటుంబ సభ్యులను సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ వీరభైరాన్పల్లి పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి, ఆ తరువాతి దశల ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చింది. అమరుల కలలు సాకారమైనప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది అని అన్నారు. అమరుల కుటుంబాల అభ్యున్నతికి కృషి చేస్తామని, గ్రామాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వీరభైరాన్పల్లికి తీసుకువస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “భైరాన్పల్లి పేరు అధికారికంగా వీరభైరాన్పల్లిగా మార్చేలా గెజిట్ జారీ చేస్తామని,గ్రామ అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి 10 లక్షలు మంజూరు చేస్తున్నామని తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు ప్రధాన అంశాలుగా ఉన్నప్పటికీ, వాటి లబ్ధి కేసీఆర్ కుటుంబంలోని ఐదుగురికే పరిమితమైందని,నిజాంలా పాలించిన కేసీఆర్ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనగాం డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,



మాజీ ఎమ్మెల్సీ రాజలింగం మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి,జనగాం నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న చారి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, ధూల్మిట్ట మండల అధ్యక్షులు కోల సాయిలు గౌడ్ , చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి,మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం,అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మాజీ మండలాల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్, జిల్లా నాయకులు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు యూత్ నాయకులు, మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు, వార్డ్ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవలు అభినందనీయం మాజీ మంత్రి హరీష్ రావు




కొండపాకలో సత్యసాయి చైల్డ్ హార్ట్ కేర్ సెంటర్ లో ఉచిత గుండె ఆపరేషన్లు చేయడం రూపాయి ఖర్చు లేకుండా ప్రేమతో వైద్యాన్ని అందించడం ఆశించదగ్గ విషయమని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు సిద్దిపేట జిల్లా కొండపాకలోని సత్యసాయి సంజీవిని చైల్డ్ హార్ట్ కేర్ సెంటర్ లో ఇప్పటివరకు 196 మంది పిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్లు జరిగాయి. “సిర్ఫ్ దిల్ బినా బిల్” కార్యక్రమం కింద ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా, ఆపరేషన్‌తో పాటు అన్నం, ప్రయాణ సదుపాయాలు కూడా కల్పించారు. ఈ సందర్భంగా గిఫ్ట్ ఏ లైఫ్ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లలతో, తల్లిదండ్రులతో మాట్లాడటం ఎంతో సంతోషమని చెప్పారు. సత్యసాయి ట్రస్ట్ వారు మందుల కంటే ఎక్కువగా ప్రేమ, ఆప్యాయతతో సేవ చేస్తున్నారని, వీరి సేవల వల్ల వేలాది పేద కుటుంబాలకు జీవం దక్కుతోందని ఆయన అభినందించారు.

# ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి ఘనంగా



**కొండపాక సెప్టెంబర్ 17.. ప్రజా జ్యోతి** ....కుక్కునూరుపల్లి మండల కేంద్రంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలో ఉమ్మడి కొండపాక మండల విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు పుల్లోజు సుదర్శన్ చారి, మండల ప్రధాన కార్యదర్శి యాలల నరసింహ చారి, కుక్కునూరుపల్లి గ్రామ అధ్యక్షులు సిరువోజు నరసింహ చారి, యాలల సత్యనారాయణ, పోలోజి లక్ష్మీనరసయ్య చారి, యాలల మహేష్ చారి, యాలల శ్రీనివాస్ చారి, గణేష్ చారి, చొప్పదండి ఆంజనేయ చారి, శ్రీశైలం చారి, సంతోష్ చారి, కొక్కొండ లక్ష్మణ్ చారి, వెంకటేశం చారి, ఎర్రోజు రాజు చారి, సిరివోజు సద్గుణ చారి, రామదాసు చారి, గాంధారి శ్రీనివాస్ చారి, మధు చారి, పోల్కంపల్లి శ్రీరంగం చారి, పోలోజి రమేష్ చారి, పోలోజు కొండయ్య చారి, సిరివోజు రాములు చారి, కిష్టాపూర్ శేఖర్ చారి, సంతోష్ చారి, మాత్ పల్లి రాజు చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు

**రాయపోల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** రాయపోల్ మండలంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించి, ఎల్కల్ అనంత పద్మనాభ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం కేజీబీవీ పాఠశాలలో ప్రధానమంత్రి 75 వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ స్థాయిలో నిలపడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఘనత ఎంతో ఉందన్నారు. నరేంద్ర మోడీ దేశాన్ని మూడవ ఆర్థిక దేశంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి ఆయురారోగ్యాలతో ఉండి దేశానికి మరింత సేవ అందించాలని కోరుకుంటు న్నామన్నారు. నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు విద్యార్థుల సమక్షంలో నిర్వహించడం సంతోషంగా ఉందని అలాగే అనంతపద్మనాభ స్వామి ఆశీస్సులు ఆయనపై ఉండాలని ప్రత్యేక



పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మదాసు వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గణేష్, ఉపాధ్యక్షులు కొంగరి స్వామి, కార్యదర్శి రాజి రెడ్డి, భాస్కర్ రెడ్డి,నవీన్, ఎస్ వో సుగంధ లత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

పేషెంట్లకు పండ్ల పంపిణీఅన్నదాన కార్యక్రమం

**గజ్వేల్ సెప్టెంబర్ 17( ప్రజా జ్యోతి)** దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా గజ్వేల్ ప్రభుత్వ ఆస్పటల్ లోని పేషెంట్లకు పండ్ల పంపిణీ, ఆవరణంలో ప్రజలకు అన్నదన కార్యక్రమం బిజెపి నాయకులు రక్తదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు దేవులపల్లి మనోహర్ యాదవ్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ...దేశ ప్రజలు మెచ్చిన గొప్ప నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 జన్మదిన సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు పండ్ల పంపిణీ అలాగే ఆవరణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.బిజెపి నాయకులు కార్యకర్తలు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా




భగవంతుని కోరారు. వారితో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయపోల్ మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**రాయపోల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రానికి నిజమైన స్వతంత్రం వచ్చిన రోజున నిజాం పాలన నుంచి భారత దేశంలో విలీనమైన రోజు. కాబట్టి గ్రామాలలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దానిలో భాగంగానే రాయపోల్ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, తదితర కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. రాయపోల్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి బాబు నాయక్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కుంచం మానస, రైతు వేదికలో ఏవో నరేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా. మహారాజ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం యాదగిరి, ప్రాథమిక పాఠశలలో ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి శివకుమార్ జాతీయ జెండా



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జేమ్లు నాయక్, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలిఫ్, అధికారులు రాములు, రవి, శ్రీనివాస్, స్వామి, కాంగ్రెస్ నాయకులు కిష్టారెడ్డి, యువకులు ప్రసాద్, నవీన్ తదితరులు

## ఉన్నతంగా ఆలోచించాలి




**సిద్దిపేట ,సెప్టెంబర్ 17 , (ప్రజాజ్యోతి) :** సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే చెడు అలవాట్లను దూరం చేసుకొని, మంచి అలవాట్లను అలవర్చుకోవాలని టూ టౌన్ ఎస్సై శ్రీనివాస్ సూచించారు.బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా, ఆరోగ్యవంతమైన జీవితం గడపాలన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యనిచ్చిన గురువులకు, చదివిన పాఠశాలకు కీర్తి తీసుకురావడం ప్రతి విద్యార్థి బాధ్యతని అన్నారు. గొప్ప వారి చరిత్రను చదివి సమాజ సేవకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగ్గు మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, టూ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి)** సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. బుధవారం విశ్వకర్మ జయంతి ని పురస్కరించుకొని ఎన్సాన్ పల్లి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గంగాధర చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ సంఘం భవనంలో తొలిసారిగా పూజలు నిర్వహించారు. ఉదయం సందర్భంగా గంగాధర చారి మాట్లాడుతూ పని ముట్లకు పూజోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగరవేసిన అధికారులు



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 17, ( ప్రజాజ్యోతి ) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మిడిదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రాలలో ఆయా కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండా ఎగరవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో గణేష్ రెడ్డి, మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ప్రవీణ్ బాబు, ఐకేపీ కార్యాలయం ముందు ఏపిఎం, భూంపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై హరీష్, మిడిదొడ్డి గ్రామపంచాయతీ వద్ద ఎంపీడీవో గణేష్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.

# నాటి సాయుధ పోరాట ఫలితంగానే తెలంగాణకు విముక్తి

**-సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్**

**బెజ్జంకి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** నాటి సాయుధ పోరాట ఫలితంగానే తెలంగాణకు విముక్తి లభించిందని సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం పాలనకు వ్యతిరేకంగా ఎర్రజెండా ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచి తిరుగుబాటు చేశారన్నారు. అనేక మంది కమ్యూనిస్టు నాయకులు పేదల పక్షాన పోరాటాలు చేశారన్నారు. సాయుధ పోరాటానికి సంబంధం లేని బీజేపీ చరిత్రను వక్రీకరిస్తుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వీరులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో పేదల పక్షాన భవిష్యత్తులో



పోరాటాలు చేయాలని సీపీఎం పార్టీ ప్రజలకు పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సంఘ ఎల్లయ్య, బొమ్మిడి సాయికృష్ణ, బండి చంద్రయ్య, బోనగిరి లింగం, కుంట సత్తయ్య, రఫీ, గాజ రాజు, చంద్రయ్య, నర్సింగం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాణే పరిశ్రమలో జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరణ చేసిన బి ఎం ఎస్ యూనియన్ ఉపాధ్యక్షులు కె.దేవేందర్**

**గజ్వేల్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** జాతీయ కార్మిక దినోత్సవం విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రజ్ఞాపూర్ శివారులోని రాణే పరిశ్రమలో విశ్వకర్మ చిత్రపటానికి బి ఎం ఎస్ యూనియన్ ఉపాధ్యక్షులు కె.దేవేందర్ పూలమాల వేసి జెండా ఆవిష్కరణ చేసి స్వీట్ లు పంచిపెట్టారు. ఈసందర్భంగా యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. శ్రీశైలం , ప్రధాన కార్యదర్శి సల్ల శ్రీనివాస్ లు మాట్లాడుతూ... ఆదికార్మికుడు విశ్వకర్మ , పంచకర్మల సృష్టికర్త చక్రం , హనుమంతుని గద , కత్తి , సుత్తి, కొడవలి ఇలా అన్ని కుటీర పరిశ్రమలకు అవసరమయ్యే సాధనాలు కనిపెట్టింది విశ్వకర్మ అని అన్నారు. ఇంద్ర భవనం నిర్మించిన ఇంజనీరు వాస్తు సెల్ఫీ కార్మిక వ్యవస్థకు పురుడు పోసింది. విశ్వకర్మ మానవ మనుగడకు



మార్గదర్శకుడు అందుకే విశ్వకర్మ జయంతిని సెప్టెంబర్ 17న జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి.యాదగిరి , డి. కిష్టయ్య, కే.కనకయ్య , యం. దేవయ్య , ఎం డి.ఇమాముద్దీన్ , కె.భాస్కర్ , యన్. సంజీవ్ కుమార్, కె. విజయ్ కుమార్ , బి. రాధాకిషన్, కె. జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులంటే భయం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

**సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**త్రీ టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు**



**సిద్ధిపేట అర్బన్ సెప్టెంబర్17 (ప్రజాజ్యోతి)** పోలీసులంటే భయం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సిద్దిపేట్ త్రీ టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం బక్రీ చెప్యాల జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు, చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావివ్వకుండా చదువుపై దృష్టి సారించాలని అన్నారు.గుర్తు తెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు అని మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశ్య పూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ నెంబర్ 100 లేదా సిద్దిపేట్ సిటీ నెంబర్ 8712667434 కు కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేందర్ రెడ్డి ఉపాధ్యాయులు సిద్దిపేట షీ టీం బృందం మహిళా కానిస్టేబుళ్లు మమత రజని కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు,

## క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

**రాష్ట్ర విద్యా పరిశోధన సంచాలకులు**




**కొండపాక సెప్టెంబర్ 17 ..ప్రజా జ్యోతి...** సిరిసినగండ్ల పాఠశాలలో రాష్ట్ర విద్యా పరిశోధన సంచాలకులు బుధవారం నాడు సందర్శించి విలువలతో కూడిన విద్య అవసరమని విద్యార్థులకు సూచించారు కొండపాక మండల పరిధిలోని శిరసనగండ్ల గ్రామంలోని పాఠశాలను రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ సంస్థ సంచాలకులు, సిద్దిపేట జిల్లా ప్రత్యేక అధికారి గాజర్ల రమేష్ సందర్శించారు .సిరిసినగండ్ల ప్రాథమిక పాఠశాలను డి.ఈ. ఓ. శ్రీనివాసరెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్శనలో 3, 4, 5వ తరగతి విద్యార్థులను ఒక్కొక్కరిని తెలుగు, ఆంగ్లం, గణితం విషయాల్లో ప్రశ్నించారు. విద్యార్థుల స్పందన చక్కగా ఉందని మెచ్చుకుని వారికి స్వయంగా చిన్న కానుకలు అందజేశారు. అమలు పై ఉపాధ్యాయుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ఇలాంటి పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



**నంగునూరు సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** నంగునూరు మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు అధికారులు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రమైన నంగునూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్ తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సరిత అలాగే మండల పరిధిలోని పాలమాకుల రాజగోపాల్పేట ముండ్రాయి గ్రామాలతో పాటు పలు గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది.

## బి జే వై ఎం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




**సిద్దిపేట, సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి):-** మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు బీజేవైఎం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు ప్రధానమంత్రి మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్న పిలుపులో భాగంగా బుధవారం నాడు మొదటగా పట్టణంలోని అభయ జ్యోతి దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు భోజన వసతిని సమకూర్చారు. అనంతరం స్వచ్ఛబడి,గోశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించి గోవులకు ఆకుకూరలు, కూరగాయలను అందించారు.ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి, పత్రి శ్రీనివాస్, ముల్లం శ్రీనివాస్, దరిపల్లి సాయిబాబా, మురళి మున్నా, మేరుగు అజయ్,ముల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రెండు పడక గదుల్లో లబ్ధిదారులే నివసించాలి

**–జిల్లా కలెక్టర్ హైమావతి**

సిద్దిపేట, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి) : జిల్లాలో మంజూరైన రెండు పడక గదుల గృహాల్లో కేవలం ఎంపిక చేసిన లబ్ధిదారులే నివసించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో తహసీల్దార్, మున్సిపల్, హౌసింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో కొంతమంది లబ్ధిదారులు కాకుండా ఇతరులు రెండు పడక గదుల ఇళ్లను ఆక్రమించుకున్నట్లు దృష్టికి వచ్చిందని, వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అసలైన లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాలని స్పష్టం చేశారు. అన్యాక్రాంతం చేసిన వారిని ఖాళీ చేయించి, తిరిగి ఆక్రమించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే, ఇప్పటివరకు ప్రారంభించని లేదా పూర్తి చేయలేని గృహ నిర్మాణాలను రద్దు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడానికి గ్రామాల్లో ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పెయింటర్ వంటి నైపుణ్య కార్మికులను ఎంపిక చేసి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ప్రతి గ్రామ



పంచాయతీకి ప్రత్యేక అధికారులు నియమించబడిన నేపథ్యంలో, వారు గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, ఆర్డీఓలు సదానందం, రామ్మూర్తి, చంద్రకళతో పాటు తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాతృ వందన కార్యక్రమానికి విశేష స్పందన

**డాక్టర్ ప్రణయ్ రాజ్. వైద్యాధికారి. అహ్మదీ పూర్.**

గజ్వేల్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి) సిద్దిపేట గజ్వేల్ మండలం.అహ్మదీ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ కేంద్ర ప్రభుత్వము తలపెట్టిన ప్రధానమంత్రి మాతృ వందన పథకం క్రింద ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్యక్రమం లో భాగంగా నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అహ్మదిపూర్ గ్రామంలో మహిళల కోసం ప్రత్యేకమైన వైద్య శిబిరం ఏర్పాటు చేసి బుధవారం ప్రధానంగా డాక్టర్ సుమన్ జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ ద్వారా వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలకు బిపి, షుగర్ , నోటి, రొమ్ము, గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు,రక్తహీనత పరీక్షలు,టెలి మానస్ సేవలు, సీకల్ సెల్ ఎనీమియా వంటి పరీక్షలను నిర్వహించడం జరిగింది.ఇందులో సుమారు 108 మంది గర్భిణీ స్త్రీలు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రణయ్ రాజ్. జనరల్ మెడిసిన్ స్పెషలిస్టు డాక్టర్ సుమన్




.ఎం.పి.హెచ్ .ఈ. ఓ. సత్యనారాయణ రెడ్డి పీ.హెచ్.ఎన్ . రోజులిన్ హెల్త్ సూపర్వైజర్ శోభారాణి, ఫార్మసి ఆఫీసర్ రుతు ప్రమీల, నర్సింగ్ ఆఫీసర్ మాధవి స్థానిక ఏఎన్ఎం ప్రభావతి. మరియు ఆశా కార్యకర్తలు అరుణ ,స్వప్న, స్వరూప ,రాణి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# బాధిత కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం అందజేత

**గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల ఎల్లేష్**

**గజ్వేల్ సెప్టెంబర్ 17(ప్రజా జ్యోతి)** జగదేవపూర్ మండల పరిధిలోని పలుగు గడ్డ మాంధాపూర్ గ్రామానికి చెందిన నర్ర బాల్ రాజు వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే.బుధవారం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల ఎల్లేష్ ముదిరాజ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్ రాజు మృతి చాలా బాధాకరం అన్నారు.గ్రామం లో ప్రతి బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని చెప్పారు.మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే సంతృప్తి ఆనందం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మనిషి నర్ర ఇస్తారి, గ్రామ ఉప పెద్ద మనిషి లింగాల రామచంద్రం,గ్రామ పెద్దలు యువకులు కనకయ్య, రాజ్ కుమార్,




ఐలయ్య, కర్ణకార్, నర్సింలు, వెంకటేష్, వెంకటేష్, పెద్దులు, కృష్ణ, నర్సింలు, సుధాకర్, లక్ష్మణ్, రాములు, ఉప్పలయ్య, బాలయ్య, కమలాకర్, కృష్ణ, బాలయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరణ

**సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి**

**(గజ్వేల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళితో కలిసి గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ మాట్లాడుతూ... 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలోనే కొనసాగిందని, అనంతరం కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో విజయవంతమైన ఆపరేషన్ పోలో 1948 సెప్టెంబర్ 17న నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ రేడియో ప్రసంగంలో హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనం అయినట్లు ప్రకటించారని గుర్తు చేశారు.తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.



## చేర్యాల మండల కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**చేర్యాల సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి)** :తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా చేర్యాల మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయల్లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయల్లో ప్రభుత్వ అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దిలీప్ నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిలుముల శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.




## నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి వరం.

**బీ ఆ ర్ ఎ స్ సీనియర్ నాయకులు పంజా స్వామి.**

దౌల్తాబాద్ సెప్టెంబర్ 17: ప్రజా జ్యోతి నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి వరమని బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అంజస్వామి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన బోయిని నర్సింలు తండ్రి దుర్గయ్యకు సీఎం సహాయ నిధి 24000/-రూపాయల చెక్కును అందజేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నిరుపేదలు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకునే వారికి సీఎం సాయనిది వరం లాంటిదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో దాసరి చంద్రం, మంగ ఎల్లం , మరుపాక స్వామి, బోయిని కరుణాకర్, స్వామియేల్, పంజ కాంతు, బోయిని నాగులు, రవి ,పంజ హరీష్, మారుపాక పోచయ్య, పంజ ఎల్లం, మారుపాక నర్సింలు, కొత్త యాదగిరి, పంజ రాజయ్య, పాటు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో లో పోషణ లోపం లేకుండా చూడాలి.

సిడిపిఓ సరిత

**రాయపోల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** పోషణ మాసం కార్యక్రమాన్ని సిడిపిఓ సరితజ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు బుధవారం ప్రాజెక్ట్ స్థాయి ప్రోగ్రామ్ గజ్వేల్ ఐడిఓసి సి బ్లాక్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యం ఆర్ ఓ.శ్రావన్ కుమార్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం పోషణ మాసం ముఖ్య ఉద్దేశాలు ఆరోగ్య మహిళ మొదటి 1000 రోజులు, పోషణ ట్రాకర్ బెనిఫిసియరి మాడ్యులర్, ఎస్ ఎస్ ఎఫ్ పి పిల్లల పర్యవేక్షణ, పిల్లలలో ఉబకాయత్వం ఈ నాలుగు విషయాల గురించి అందరూ అవగాహన కలిగివుండాలన్నారు అలాగే లబ్ధిదారులు అంగన్వాడీ ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకోవాలని అదేవిధంగా అంగన్వాడీ టీచర్లు కలిసికట్టుగా గ్రామాల లో పోషణ లోపం లేకుండా



చూడాలని సూచించారు, సి డి పి ఓ సరిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఒక్కపూట సంపూర్ణ భోజన్నని సద్వినియోగం చేసుకోవాలన్నారు,ప్రతి లబ్ధిదారులు సెంటర్ కి వచ్చి భోజనం చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో యం అర్.ఓ, శ్రావణ్ కుమార్ పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్,సూపర్వైజర్ లు భవానీ, శ్రీలక్ష్మి, రజిత , అనురాధా ,దెబోర రాణి , రాణి, సునీత , సంతోష, సౌజన్య, షబానా,అంగన్వాడీ టీచర్లు, పాల్గొనడం జరిగింది.

# నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే 2" ప్రాజెక్ట్ లో బాగంగా ఆరోగ్య సర్వే

మిడిదొడ్డి, సెప్టెంబర్17, ( ప్రజా జ్యోతి ) : గ్రామ ప్రజల యొక్క మానసిక ఆరోగ్య స్థితి, జీవనశైలి సమస్యలు, ఆరోగ్య అవగాహన స్థాయిని అంచనా వేయడం కోసం, చికిత్స అంతరాలను గుర్తించడానికి, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ బీబీనగర్ మరియు నిమ్హాన్స్ బెంగళూరు ఆధ్వర్యంలో, నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే 2 ప్రాజెక్టులో భాగంగా మిరుదొడ్డి గ్రామంలో బుధవారం సర్వేను ప్రారంభం చేశారు. ఇట్టి కార్యక్రమానికి ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్స్ డాక్టర్ వామన్ కుల్కర్ని, డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ ఫ్యామిలీ మెడిసిన్, మరియు డాక్టర్ సాయిక్రిష్ణ తిక్కా, మానసిక వైద్య విభాగం మార్గదర్శకత్వం వహించగా, నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే 2 తెలంగాణ స్టేట్ కో ఆర్డినటర్ బి. ప్రవలిక మరియు లింగమూర్తి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమీన పర్యవేక్షణలో సర్వే కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆరోగ్య సర్వేలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్, వృద్ధాప్య సమస్యలు, మద్యపానం, మహిళల ఆరోగ్యం, పిల్లల పోషణ, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అదేవిధంగా ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ మానసిక ఆరోగ్యానికి అవగాహన కోసం బ్రోచర్లు మరియు అవసరమైన చోట ప్రాథమిక వైద్య సలహాలను అందించామన్నారు. ఇట్టి కార్యక్రమం స్థానిక గ్రామ ఏ.ఎన్.ఎం విజయ మరియు స్వప్న, ఆశా వర్కర్స్ కమలమ్మ , మాలతి, ఇందిరా,లింగమ్మ, కవిత సహకారంతో బుధవారం




మరియు గురువారం, రెండు రోజులు సర్వేను నిర్వహిస్తామని తెలియజేశారు. అదేవిధంగా మిరుదొడ్డి గ్రామ ప్రజలు సానుకూలంగా స్పందించారని, ఈ ఆరోగ్య సర్వే ద్వారా అధికారులు సేకరించిన సమాచారం జాతీయ మానసిక ఆరోగ్య విధాన రూపకల్పనలో కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మానసిక సమస్యలకు 14416 టెలిమనస్ నెంబర్ గురించి వివరించారు, ఈ సర్వేలో బాగంగా గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్యం వివరాలను సేకరించిన వారిలో, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య బృందం గ్రేస్, మాధురి, రంజిత్ యాదవ్, శ్రీధర్, వెంకట రావు పాల్గొన్నారు.

# దౌలాపూర్ లోఘనంగా ప్రజా పాలన దినోత్సవం

పంచాయతీ కార్యదర్శి సతీష్

**గజ్వేల్ సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని దౌలాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణం లో జాతీయ జెండా ఆవిష్కరించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రానికి నిజమైన స్వతంత్రం వచ్చిన రోజు నిజాం పాలన నుంచి భారత దేశంలో విలీనమైన రోజు,తెలంగాణ రాష్ట్ర విముక్తి చెందిన రోజు కాబట్టి గ్రామాలల్లో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దానిలో భాగంగానే దౌలాపూర్ గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ పద్మావతి ఉప్పుల్ రెడ్డి సుధాకర్ రెడ్డి కృష్ణమూర్తి కుకునూరు కృష్ణ సత్యనారాయణ బంగారి మహేష్ కృష్ణ గోపాల్ నవీన్ గౌడ్ కనకయ్య నర్సింలు యాదగిరి



తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ



**బెజ్జంకి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి ):** మండల కేంద్రానికి చెందిన ఐలేని మనవ్వ ఇటీవల మరణించగా, ఆమె కుటుంబ సభ్యులను బుధవారం రోజున మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పరామర్శించటం జరిగింది. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, ప్యాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్, పట్టణ అధ్యక్షులు వంగల నరేష్, నాయకులు గుభిరే మల్లేశం, ఐలేని నర్సింహారెడ్డి, లింగాల తిరుపతి, కల్లూరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నప్రసాదం

**సిద్దిపేట, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా సిద్దిపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు కాసున గొట్టు సంతోష్ కుమార్



ఆధ్వర్యంలో పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో వృద్ధులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ, మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని, అందులో భాగంగా వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వితరణ కూడా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గందె సంతోష్ కుమార్, గణేష్ మాచవరం, మహేందర్, విశ్వహిందూ పరిషత్ నగర అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్, వాసవి క్లబ్ నాయకులు గంప కృష్ణమూర్తి, చకిలం రవి, అరవపల్లి హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పట్టణంలో విద్యుత్ సరఫరా అంతరాయం

**సిద్దిపేట, సెప్టెంబర్ 17, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ ఎన్.సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హౌసింగ్ బోర్డు కాలనీ,టీచర్స్ కాలనీ,హరిప్రియ నగర్ కాలనీ,అల్లమయ్యగుట్ట ప్రాంతం,ప్రియదర్శిని కాలనీ,ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి కొత్త బస్టాండ్ వరకు ప్రాంతం విద్యుత్ అంతరాయం కలగనున్నాయి . 33/11 కేవీ కోమటి చెరువు నుంచి సరఫరా అయ్యే 11 కేవీ హౌసింగ్ బోర్డు ఫీడర్‌పై నిర్వహణ పనులవలన విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుంది. ఈ సందర్భంగా వినియోగదారులు సహకరించాలని సిద్దిపేట పట్టణ విద్యుత్ విభాగం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ ఎన్.సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కొమురవెల్లి శివారులో గంజాయి విక్రేత అరెస్ట్

**195 గ్రాముల గంజాయి స్వాధీనం నిందితుడు రిమాండ్**

**కొమురవెల్లి సెప్టెంబర్ 17 (ప్రజా జ్యోతి):** గంజాయి సేవిస్తూ విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఒక వ్యక్తిని సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కొమురవెల్లి పోలీసులు కలిసి పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు కుంభ భూమరాజు తండ్రి సుబ్బారావు, నివాసం చింతల్, హైదరాబాద్ కు చెందిన వ్యక్తి కొమురవెల్లి శివారులోని దాచారం గుట్ట వద్ద గంజాయి సేవిస్తూ విక్రయిస్తుండగా పట్టుబడ్డాడు. వ్యక్తి వద్ద స్వాధీనం చేసిన వస్తువులు: 195 గ్రాముల గంజాయి ఒక మొబైల్ ఫోన్ ఒక మోటార్ సైకిల్ సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కొమురవెల్లి ఎస్ఐ రాజు మరియు సిబ్బంది కలసి నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా చేర్యాల సీఐ ఎల్. శ్రీను మాట్లాడుతూ గ్రామాల్లో, హోటళ్లలో, కాల్లు డిపోల వద్ద ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లయితే లేదా కలిగి ఉన్నారనే సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, లేదంటే డయల్ 100 లేదా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 కు సమాచారమివ్వాలని




సూచించారు. అలాగే తల్లిదండ్రులు పిల్లల కదలికలపై దృష్టి పెట్టాలని, గంజాయి కలిగి ఉన్నవారు లేదా విక్రయిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో కొమురవెల్లి ఎస్ఐ రాజు, టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా "ప్రజాపాలన దినోత్సవం"

**బెజ్జంకి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగింది. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చంద్రశేఖర్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ





కె.ప్రవీణ్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బి.సౌజన్య, అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, వివిధ పార్టీల కార్యాలయాల వద్ద, గ్రామ పంచాయితీల వద్ద, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది. ఈ వేడుకల్లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**-ప్రధాని మోదీ జన్మ దినోత్సవం**

**బెజ్జంకి సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో, బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినంను పురస్కరించుకొని, మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డితో పాటు బిజెపి మండల అధ్యక్షులు కొలిపాక రాజు, వివిధ గ్రామాలకు చెందిన సుమారు 30 మంది బీజేపి నాయకులు రక్తదానం చేశారు. అనంతరం బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ కూడలి వద్ద ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగా నినాదాల ద్వారా శుభాకాంక్షలు తెలిపి, కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, జిల్లా కౌన్సిల్ సభ్యులు బుర్ర మల్లేశం గౌడ్, కొత్తపేట రామచంద్రం, దొమ్మాటి రాములు, సంఘ రవి, శీలం వెంకటేష్, బండిపెల్లి సునీత,





వద్దూరి శ్రీనివాస్, గంప లవణ్, సాన వేణు, దారం సతీష్ రెడ్డి, లెంకల కిషన్ రెడ్డి, జంగిడి కమలాకర్ రెడ్డి, రావుల బాల్ రెడ్డి, బొప్పెన అజయ్, లింగాల లావణ్య, బీర మహేందర్ రెడ్డి, బుర్ర కిషన్, బండిపెల్లి శ్రీనివాస్, బుర్ర క్రాంతి గౌడ్, నేతి మహేష్, కొర్వి అమర్, అడుకని వీరేషం, రాజిరెడ్డి, శ్రీను, కొడిముంజ రాజు, గుంటి సాయిచందు, బొడిగె ప్రేమ్ కుమార్, బొనగం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం.

**ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించిన అధికారులు.**




**దౌల్తాబాద్ సెప్టెంబర్ 17: ప్రజా జ్యోతి** మండల వ్యాప్తంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించిన అధికారులు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గఫూర్ కాద్రి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ చంద్రశేఖర రావు, మండల వనరుల కేంద్రం వద్ద మండల విద్యాధికారి గజ్జల కనకరాజ్, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై గంగాధర అరుణ్ కుమార్, వివిధ గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు, ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించమన్నారు. కాగా భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద బిజెపి మండల అధ్యక్షులు దేవుడి లావణ్య నరసింహారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జహీర్, సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, రాజేశ్వర్, జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, నర్సింలు, తో పాటు పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## నా తెలంగాణ కోటి రతనాల వీణ

**: రామకోటి రామరాజు**

**అవాలతో తెలంగాణ విమోచన దినోత్సవ చిత్రం**

**తెలంగాణ సాధనలో అమరులైన వీరులకు ఈ చిత్రం అంకితం**






**రాయపోల్ సెప్టెంబర్ 17 ప్రజా జ్యోతి** భారతదేశంలో విలీనమై నేటికి 78వ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా అవాలను ఉపయోగించి అత్య అద్భుతంగా తెలంగాణ చిత్రాన్ని చిత్రించి బుధవారం నాడు ఆవిష్కరించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రాతనాల వీణ అని తెలంగాణ చిత్రం పటం అందులో పావురం స్వేచ్ఛకు చిహ్నం అని. పోరాట పటిమ తెలంగాణ సమాజానికి ఉందన్నారు. స్వాతంత్ర భారతదేశంలో అందరం స్వేచ్ఛా వాయువులు పీల్చుతున్నామని ఐక్యతను మరియు పోరాట తత్వాన్ని చూపించే పిడికిలి గల చెయ్యి అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారతీయతను ప్రపంచానికి చాటి చెప్పిన మన భారతదేశం అని కొనియాడారు. నిజాన్ని నిరంకుశాన్ని ప్రశ్నించి రజాకార్లను ఎదురించి తమ ప్రాణాలను అర్పించి తెలంగాణ స్వాతంత్ర సాధనలో అమరులైన వీరులకు జోహార్లు తెలుపుతూ ఈ చిత్రం అంకితం ఇస్తున్ననన్నారు.